

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హన్మంతు కె.జెండగే

## 100 పాఠశాలల్లో బాలికా శిశు సాధికారత క్లబ్బులు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత అధికారులతో సమావేశమై ఈ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందికర పిల్లల సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. వారికి ఇబ్బందికర పరిస్థితులు రాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పట్ల వివరించాలన్నారు. బాలికలకు ఏర్పడే సమస్యల పట్ల ఎవరిని సంప్రదించాలనే విషయంపై అవగాహన కలుగజేస్తూ.. జెండర్, జీవన నైపుణ్యాల పట్ల చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నంబర్ తెలిసేలా ప్రదర్శించాలని సూచించారు. సమావేశంలో ఏసీపీ వెంకట్‌రెడ్డి, డీఈఓ నారాయణరెడ్డి, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి అన్నపూర్ణ, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ నిర్మలజ్యోతి పాల్గొన్నారు.



గాంధీ పార్కును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

## గాంధీ పార్క్ సుందరీకరిస్తాం

● మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, డిసెంబర్ 15 : పట్టణంలోని గాంధీ పార్క్ సుందరీకరణకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శుక్రవారం పట్టణకేంలోని గాంధీ పార్కులో డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు సేదతీరేందుకు అనుగుణంగా పార్కును రూపకల్పన చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, నాయకులు తాడూరి పరమేశ్, బొబ్బిళ్ల మురళి, దాచేపల్లి ప్రకాశ్ ఉన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఎస్.హరికృష్ణ, ఆర్ఐ సుధాకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిసున్న సీఐ దేవేందర్

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

● సీఐ దేవేందర్

చౌటుప్పల్, డిసెంబర్ 15 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ ఎస్.దేవేందర్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం మోడల్ స్కూల్‌లో సైబర్, షీటీం, డయల్ 100, ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఆపద సమయంలో డయల్ 100ను సంప్రదించాలన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టీ నేతన్న యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా చేనేత జౌళీ శాఖ ఏడీ విద్యాసాగర్



జిల్లా చేనేత జౌళీ శాఖ ఏడీ విద్యాసాగర్

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 15 : టీ నేతన్న యాప్‌ను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా చేనేత జౌళీ శాఖ ఏడీ విద్యాసాగర్ సూచించారు. శుక్రవారం భూదాన్‌పోచంపల్లి ఆయన మాట్లాడుతూ యాప్‌లో సమగ్ర వివరాలను ఎంట్రీ చేసి జియో ట్యాగ్ మగ్గం వద్ద (లొకేషన్ లో) ఫొటో తీసుకొని అప్‌లోడ్ చేస్తే గుర్తింపు కార్డు లాగా వివరాలు నమోదవుతాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. చేనేత కార్మికులు అడ్రస్, ఊరు మారిన జీపీఆర్ఎస్ ద్వారా వెంటనే అడ్రస్ మార్చుకోవాలని సూచించారు. ఒక్కసారి వివరాలను నమోదు చేస్తే ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. పథకాల్లో ఏమైనా మార్పులు చేర్పులు జరిగినా ఎస్‌ఎంఎస్ రూపంలో సందేశాలు వస్తాయని తెలిపారు. జిల్లాలో 6,000 మంది చేనేత వీవర్స్, 7,000 మంది అనుబంధ కార్మికులు ఉండగా, భూదాన్ పోచంపల్లిలో 2వేల మంది వీవర్స్, 1,500 మంది వర్కర్స్ ఉన్నారని చెప్పారు. కొత్త మగ్గం ఉన్న వారికి జియో ట్యాగింగ్ జనరేట్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం చేనేత జౌళీ శాఖ అధికారులు అప్రూవ్ చేస్తారని చెప్పారు. యాప్‌పై అవగాహన కోసం పోచంపల్లి చేనేత సహకార సంఘంలో అధికారులను సంప్రదించాలని సూచించారు.

## కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

రామన్నపేట, డిసెంబర్ 15 : తమ డిమాండ్‌లను సాధన కోసం తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయం ఎదుట నిర్వహించిన మహాధర్నాకు తరలివెళ్లారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు లింగస్వామి, ఎండీ మతీన్, ప్రభాకరాచారి, గౌస్, యాదయ్య, కేతనాయక్, అరవింద్, రమాదేవి, శ్రీకాంత్, కిరణ్, శివప్రసాద్ పాల్గొన్నారు.



నాగులకుంట వెంట ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

## అనుమతి లేని నిర్మాణాల తొలగింపు

చౌటుప్పల్, డిసెంబర్ 15 : పట్టణంలో నాగులకుంటపై ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాట్లు చేసిన నిర్మాణాలను శుక్రవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు కుంట సుందరీకరణలో భాగంగా తొలగిస్తున్నట్లు వారు తెలిపారు. తొలగించిన డబ్బాలను మున్సిపల్ కార్యాలయానికి తరలించారు.



విద్యార్థులకు బ్యాగులు అందిస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల అందజేత

చౌటుప్పల్ రూరల్, డిసెంబర్ 15 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దివీస్ పరిశ్రమ చేస్తున్న కృషి అభినందనీయమని దేవలమ్మనాగారం సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేవలమ్మనాగారం జడ్పీహెచ్ఎస్, మండల పరిషత్ పాఠశాలలలో విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సమకూర్చిన స్కూల్ బ్యాగులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉఫాధ్యాయులు, దివీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 15 : మండల కేంద్రానికి చెందిన ఒగ్గు కళాకారుడు కొరె రమేశ్, ఆటో డ్రైవర్ ఉగ్గె భిక్షపతి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్‌రెడ్డి మృతుల కుటుంబాలకు రూ.5వేల చొప్పున సమకూర్చిన నగదును బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, ఎంపీటీసీ యాస కవిత, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు కొరె వెంకన్న వారికి అందజేశారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో అందజేసిన రూ.10వేలను సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, ఉపసర్పంచ్ నవ్య, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం

## కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

● సీఐటీయూ జిల్లా కార్యదర్శి మల్లేశం

భువనగిరి అర్బన్, డిసెంబర్ 15 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత కార్మికులు పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్‌వాడీలు, పంచాయతీ కార్మికులు, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు ద్విచక్ర వాహనాలు అందివ్వాలని, కార్మిక శాఖలో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను విడుదల చేసి బడ్జెట్‌లో కార్మికులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ.పాష, గొరిగె సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు బోడ భాగ్య, మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, మాతయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, పోతరాజు జహంగీర్, మంచాల మధు, బత్తుల దాసు, మారయ్య పాల్గొన్నారు.

## విద్యార్థినులకు దుప్పట్ల పంపిణీ

ఆత్మకూరు(ఎం), డిసెంబర్ 15 : మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో విద్యార్థినులకు ప్రభుత్వం అందజేసిన దుప్పట్లను శుక్రవారం వసతిగృహం అధికారి రాజాలుబాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకొని పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.



విద్యార్థినులకు దుప్పట్లు అందిస్తున్న వసతి గృహం అధికారి రాజాలుబాయి

## శిక్షణ కోర్సులకు దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 15 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డీడీయూజీకేవై) కింద ఉపాధి శిక్షణ కోర్సులకు దరఖాస్తులు కోరుతున్నట్లు సంస్థ డైరెక్టర్ పీఎస్‌ఎస్‌ఆర్ లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బేసిక్ కంప్యూటర్స్(ఇంటర్మీడియట్ పాస్), ఎకౌంట్స్ అసిస్టెంట్స్ ట్యాలీ (బీకాంపాస్ ), కంప్యూటర్ హార్డ్‌వేర్ అసిస్టెంట్ (ఇంటర్మీడియట్ పాస్), ఆటోమొబైల్, టూ వీలర్ సర్వీసింగ్ (10వ తరగతి పాస్), సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ (10వ తరగతి), ఎలక్ట్రీషన్ డొమెస్టిక్ (10వ తరగతి, ఐటీఐ), సోలార్ సిస్టం ఇన్‌స్టాలేషన్ సర్వీస్ (10వ తరగతి, ఐటీఐ)లో 3 నెలల శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అర్హత గల వారు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జీరాక్స్ సెట్, పాస్ ఫొటోలు, ఆధార్, రేషన్ కార్డులతో జనవరి 2న ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులు రూ.250 రిఫండబుల్ డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. వివరాలకు 913390 8000, 9133908111, 9133908222, 99484 66111 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## పద్మశాలీ సంఘం మోత్కూరు పట్టణ కమిటీ ఎన్నిక

మోత్కూరు, డిసెంబర్ 15 : పద్మశాలీ సంఘం మోత్కూరు మున్సిపాలిటీ కమిటీని శుక్రవారం పట్టణంలోని ఎస్‌ఎంసీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూరపాటి రాములు, గౌరవాధ్యక్షుడిగా ఎలగందుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా వంగరి రాములు, ఉపాధ్యక్షుడిగా నోముల రమేశ్, సభ్యులుగా పసునూరి రమేశ్, గుర్రం చంద్రశేఖర్, పోచం రాజు, ముశం రాజు, సంతోష్, సోమేశ్వరీ, కరుణాకర్, సత్యనారాయణ, రామచంద్రయ్య, బిరుదు శ్రీను, చిందం శ్రీనువాస్‌ను ఎన్నుకున్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య సమక్షంలో జరిగిన కార్యక్రమంలో జల్ది రాములు, పెండం శ్రీను, నర్సయ్య పాల్గొన్నారు.



దగ్ధమైన పత్తి

## మిల్లులో పత్తి దగ్ధం

వలిగొండ, డిసెంబర్ 15 : మండలంలోని నర్సాయ్యగూడెం పరిధిలో గల మిల్లులో శుక్రవారం సాయంత్రం పత్తి దగ్ధమైంది. రైతులు, పత్తి మిల్లు సూపర్‌వైజర్ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నర్సాయ్యగూడెం పరిధిలోని ఎస్‌టీఎల్ పత్తి మిల్లులో ప్రమాదవశాత్తు మంటలు ఎగిసిపడి పత్తికి అంటుకున్నాయి. అప్రమత్తమైన మిల్లు సిబ్బంది ఫైర్ సిలిండర్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సుమారు 10 క్వింటాళ్ల పత్తి దగ్ధమైనట్లు సూపర్‌వైజర్ వెంకటేశ్ తెలిపారు.